క్లుప్తంగా

ఈజీఎస్ పనుల గుర్తింపునకు గ్రామసభలు



మందమర్రి గ్రామసభలో పాల్గొన్న డీఆర్‌డీవో

భీమారం/మందమర్రిరూరల్/మంచిర్యాలరూరల్(హాజీపూర్)/నెన్నెల/జన్నారం: ఈజీఎస్ పనుల గుర్తింపునకు బుధవారం పలు మండలాల్లో గ్రామసభలు నిర్వహించారు. గ్రామ పంచాయతీల్లో 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి లేబర్ బడ్జెట్, పనుల ప్రణాళిక తయారీకి ప్రత్యేక గ్రామసభలు ఏర్పాటు చేశారు.పలు అభివృద్ధి పనులకు గాను తీర్మానాలు చేశారు. పనుల గుర్తింపు, జాబితా తయారీలో స్థానికుల భాగస్వామ్యం ఉంటుందని, ప్రత్యేక గ్రామసభల్లో ఈజీఎస్ ఆధ్వర్యంలో చేపట్టబోయే పనులను తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ పని కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు. మందమర్రిలో డీఆర్‌డీవో కిషన్, ఎంపీడీవో రాజేశ్వర్, ఎంపీవో అక్తర్, నెన్నెలలో ఎంపీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సురేశ్, భీమారంలో ఎంపీవో సతీష్ రెడ్డి, ఈజీఎస్ ఏపీఎం జీనత్, కార్యదర్శి కృష్ణమూర్తి, జన్నారంలో ఎంపీడీవో శశికళ, ఈవో రాహూల్ తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో దేవయ్యకు సన్మానం



సన్మానిస్తున్న టీఎన్‌జీవో నిర్వాహకులు

బెల్లంపల్లి: పోలీసుస్టేషన్‌కు వచ్చే పౌరులకు సత్వర సేవలు అందించి, బెస్ట్ సిటీజన్ సర్వీసెస్ విభాగంలో రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానాన్ని కైవసం చేసుకుని డీజీపీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా టీఎన్‌జీవో తరపున బెల్లంపల్లి వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో ఎస్.దేవయ్యను బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా టీఎన్‌జీవో అధ్యక్షుడు గడియారం శ్రీహరి, టీఎన్‌జీవో ఉపాధ్యక్షులు తిరుపతి, అంజయ్య, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షుడు వెంకటేష్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, సభ్యులు పాల్గొన్నారు.



ఆర్‌కేపీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

పూల పండుగ షురూ..!



దండేపల్లి/నస్పూర్/మందమర్రిరూరల్/భీమారం/బెల్లంపల్లి/కాసిపేట/చెన్నూర్/మంచిర్యాలరూరల్(హాజీపూర్)/రామకృష్ణాపూర్: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్న బతుకమ్మ వేడుకలు బుధవారం జిల్లా వ్యాప్తంగా కనుల పండువగా మొదలయ్యాయి. ఎంగిలిపూల బతుకమ్మతో ఆరంభమైన సంబురాలు తొమ్మిది రోజుల పాటు కొనసాగుతాయి. తంగేడు, కట్ల, గునుగు, బీర, సీతమ్మ జడ, బంతి తదితర రకాల పూలతో బతుకమ్మను చూడముచ్చటగా పేర్చి మహిళలు కూడళ్ల, ఇళ్ల ముందర కేళీవిలాసంగా ఆడిపాడారు. కోలాటం ఆడారు. ఎంగిలిపూల బతుకమ్మ సంబురాల్లో ఆడ బిడ్డలు మునిగి తేలారు. ఆనందోత్సాహాలతో వేడుకలను జరుపుకున్నారు.



జిల్లా కేంద్రంలోని విశ్వనాథ ఆలయం వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు



బెల్లంపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



చెన్నూర్ శివాలయంలో...



గుడిపేట బెటాలియన్‌లో...



నస్పూర్: నాగార్జున కాలనీలో...



భీమారంలో...



మందమర్రిలోని మేదరిబస్తీలో...



దండేపల్లిలో...



జిల్లా కేంద్రంలో...

నీళ్ల తిప్పలు తప్పినయ్..!

- ఆర్వో ప్లాంట్‌ను బాగుచేయించిన అధికారులు



ఆర్వో ప్లాంట్ వద్ద శుద్ధ జలం పట్టుకుంటూ...

సాక్షి ఎఫెక్ట్..

చెన్నూర్: చెన్నూర్ సర్కార్ ఆసుపత్రిలో సౌకరాలు కరువయ్యాయి. ఆర్వో ప్లాంట్ చెడిపోవడంతో రోగులకు 'నీళ్ల చారు.. నల్లా నీరే దిక్కు' అనే శీర్షికన 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఆర్వో ప్లాంట్‌ను బాగు చేయించి రోగులకు శుద్ధ జలాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు.

మహిళా ఆత్మహత్యాయత్నం

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ ఏరియాలోని సుభాష్‌నగర్‌కు చెందిన కే. సుగుణ బుధవారం ఆత్మహత్యాయత్నం చేసుకుంది. ఇంట్లోనే నిద్రమాత్రలు మింగడంతో కొద్ది సేపటికి గుర్తించి కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను మంచిర్యాలలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా, వైద్యులు చికిత్స అందిస్తున్నారు. స్థల వివాదంలో మనస్తాపంతో ఆమె ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దీనికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

తాగుడుకు బానిసై వ్యక్తి మృతి

కాసిపేట: మండలంలోని కాసిపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ట్యాంకుబస్తీకి చెందిన భుక్య లాలు(43) తాగుడుకు బానిసై మృతి చెందినట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు. లాలు తన కుటుంబాన్ని వదిలిపెట్టి కూలీ పని చేసుకుంటూ.. ఒక్కడే నివాసం ఉంటున్నాడు. ఈనెల 1న ఇంటి ముందు ఉంటున్న అజ్మీర నరేశ్ కుటుంబసభ్యులకు ఫోన్ చేసి చనిపోయినట్లు సమాచారం ఇచ్చాడు. కుటుంబసభ్యులు బుధవారం వచ్చి చూడగా చనిపోయి ఉన్నాడు. మృతిపై ఎలాంటి అనుమానం లేదని మృతుడి కుమారుడు భుక్య అరుణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

'కిష్టంపేట అర్బన్ పార్కులో వనసప్తపది'

చెన్నూర్‌రూరల్: మండలంలోని కిష్టంపేట గ్రామ సమీపంలోని అర్బన్ పార్కు(వన విహార్)లో బుధవారం వనసప్తపది కార్యక్రమాన్ని నిర్వహించారు. అటవీశాఖ అధికారులు చెన్నూర్‌లోని కృష్ణవేణి పాఠశాల విద్యార్థులకు వనవిహార్ గురించి తెలియజేశారు. కార్యక్రమంలో బటర్‌ఫ్లై రీసర్చ్ అధికారి డాక్టర్ రంజాన్ విరాజి, డీఎఫ్‌వో శివ్‌ఆశీస్ సింగ్, సెక్షన్ అధికారి అంజయ్య, ఎఫ్ఆర్వోలు, విద్యార్థులు, పాల్గొన్నారు.



భీమారం: వేడుకల్లో పాల్గొన్న అధికారులు



కాసిపేట: తహసీల్దార్ కార్యాలయంలో...



జన్నారం: నివాళులర్పిస్తున్న ఫైర్ అధికారులు



శ్రీరాంపూర్: ఐఎన్‌టీయూసీ కార్యాలయం వద్ద...

మహాత్మాగాంధీకి నివాళి

సాక్షి నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా మహాత్మగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటం, విగ్రహాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పూల మాలలు సమర్పించి నివాళులర్పించారు. పలుచోట్ల పారిశుధ్య సిబ్బందికి సన్మానం చేశారు. దేశానికి స్వాతంత్య్రం వచ్చేందుకు మహాత్మాగాంధీ ఎంచుకున్న అహింసా మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించి, ఆయన అడుగుజాడల్లో నడుచుకోవాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కులో గల గాంధీ విగ్రహానికి ఆయన పూల మాలలు వేసి నివాళులర్పించారు. గుడిపేట 13వ ప్రత్యేక పోలీస్ బెటాలియన్‌లో కమాండెంట్ పి.వెంకటరాములు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ రావుల ఉప్పలయ్య, వైస్ చైర్మన్ సల్ల మహేశ్, మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, మున్సిపల్ మాజీ చైర్మన్ పెంటరాజయ్య, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు గాదె సత్యం, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అంకం నరేశ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, నస్పూర్‌లో మున్సిపల్ చైర్మన్ సురిమిల్ల వేణు, కమిషనర్ సతీశ్, జన్నారంలో ఫైర్ అధికారి శ్రీనివాస్, కాసిపేటలో డీఎల్‌పీవో సబ్దర్‌అలీ, బెల్లంపల్లిలో ఆర్డీవో హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, చైర్‌పర్సన్ శ్వేత, మాజీ ఎమ్మెల్యే అమురాజుల శ్రీదేవి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొయ్యల ఏమాజీ, హాజీపూర్‌లో అసిస్టెంట్ కమాండెంట్ నాగేశ్వర్‌రావు, లక్సెట్టిపేటలో మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య, చెన్నూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజ్, రామకృష్ణాపూర్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ జంగం కళ, మేనేజర్ స్వామి, శ్రీరాంపూర్‌లో ఐఎన్‌టీయూసీ కార్యాలయం వద్ద ఆ యూనియన్ బ్రాంచీ ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్‌రావు, రీజియన్ ఇన్‌చార్జి కాంపెల్లి సమ్మయ్య, కేంద్ర ఉపాధ్యక్షులు కలవేన శ్యాం, టీబీజీకేఎస్ కార్యాలయం వద్ద ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, బ్రాంచీ ఉపాధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్, డెప్యూటీ ప్రధాన కార్యదర్శి బండి రమేశ్, సంయుక్త కార్యదర్శి పానుగంటి సత్తయ్య, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మందమర్రిరూరల్: పూలమాల వేస్తున్న నాయకులు



మంచిర్యాలటౌన్: పూలమాల వేస్తున్న దివాకర్‌రావు



మంచిర్యాలటౌన్: శ్రద్ధాంజలి ఘటిస్తున్న రఘునాథ్



రామకృష్ణాపూర్: నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్



గుడిపేట పోలీస్ బెటాలియన్‌లో...



నస్పూర్: పారిశుధ్య సిబ్బందితో చైర్మన్, కమిషనర్



లక్సెట్టిపేట: పూలమాల వేస్తున్న మున్సిపల్ చైర్మన్ కాంతయ్య



చెన్నూర్: పూలమాలలు వేస్తున్న మున్సిపల్ పాలకవర్గ సభ్యులు



కోటపల్లి: నివాళులర్పిస్తున్న తహసీల్దార్



తాండూర్: శ్రద్ధాంజలి ఘటిస్తున్న అధికారులు, నాయకులు



పాతమంచిర్యాల: నివాళులర్పిస్తున్న ప్లంబర్ అసోసియేషన్ నాయకులు



బెల్లంపల్లిరూరల్: నివాళులర్పిస్తున్న అధికారులు



బెల్లంపల్లి: శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఆర్డీవో హరికృష్ణ



టీఎన్జీవో భవన్‌లో...

డంపింగ్ యార్డులో బయోమైనింగ్ ప్రారంభం

మంచిర్యాలటౌన్: మున్సిపాలిటీలోని ఆండాళమ్మ కాలనీలో గల డంపింగ్ యార్డులో బుధవారం బయోమైనింగ్‌ను మున్సిపల్ చైర్మన్ రావుల ఉప్పలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దాదాపు ఒక లక్ష టన్నుల వరకు ఉన్న చెత్తను రోజుకు 700 నుంచి 1000టన్నుల వరకు శుద్ధి చేసేలా యంత్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మూడు భాగాలుగా చెత్తను శుద్ధి చేయనున్నట్లు ఒకటి వర్మికంపోస్టుగా, రెండు ప్లాస్టిక్, గాజుల వ్యర్థాలతో కలిపి బ్రిక్స్ తయారు చేయడం, మూడో వేస్టేజ్‌ను గుంతలు, బొందలుగా ఉన్న ప్రాంతాల్లో నింపేందుకు వినియోగించనున్నట్లు తెలిపారు. మూడు నుంచి నాలుగు నెలల్లో చెత్తను పూర్తిగా తొలగించేలా పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. దీంతో ఈ ప్రాంత ప్రజలకు చెత్త సమస్య ఉండదన్నారు.

సంక్షిప్త వార్తలు

రక్తదాన శిబిరం

మంచిర్యాలటౌన్: మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం రక్తదాన శిబిరాన్ని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాజెక్టు డైరెక్టర్ కెఎస్ అజయ్ మణికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సిబ్బంది 15మంది రక్తదానం చేయగా, వారికి రెడ్‌క్రాస్ సభ్యులు వి.మధుసూదన్ రెడ్డి ప్రశంసా పత్రాలను అందించారు.

సన్మానం

జన్నారం: మండల కేంద్రంలోని పొన్కల్ గ్రామ పంచాయతీ ఆవరణలో ఇటీవల ఎంబీబీఎస్ సీటు సాధించిన చింతగూడ వాసి బానవత్ వినిత్‌కుమార్, దుమల్ల నాగమణిలను బుధవారం దళిత సంఘాలు, బీసీ సంఘాలు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

సన్మార్గంలో నడవకపోతే చర్యలు

తాండూర్: నేర ప్రవృత్తిని విడనాడి, పాత నేరస్తులు సన్మార్గంలో నడవాలని తాండూర్ సీఐ కుమారస్వామి అన్నారు. తాండూర్ పోలీసు సర్కిల్ కార్యాలయం ఆవరణలో బుధవారం పాత నేరస్తులు, రౌడీ షీటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాత నేరస్తులు, రౌడీ షీటర్లు ఇకపై పద్ధతులు మార్చుకొని బుద్ధిగా మసులుకోవాలని, పిల్లల భవిష్యత్‌ను చక్కదిద్దుకోవాలని వివరించారు. పోలీసుశాఖ సూచనలు, సలహాలు పాటించకుండా పాతదారిలో వెళ్తే మాత్రం క్షమించేది లేదని హెచ్చరించారు. తాండూర్ ఎస్సై కిరణ్‌కుమార్, కన్నెపల్లి ఎస్సై గంగారాం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

డీఎస్సీ ర్యాంకర్‌కు సత్కారం

మంచిర్యాలరూరల్(హాజీపూర్): గుడిపేట 13వ ప్రత్యేక పోలీస్ బెటాలియన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న డి.చంద్రమోహన్ ఇటీవల విడుదల చేసిన డీఎస్సీ ఫలితాల్లో ఎస్‌జీటీ విభాగంలో జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించాడు. ఈ సందర్భంగా కమాండెంట్ పి.వెంకటరాములు ఆధ్వర్యంలో బుధవారం చంద్రమోహన్‌ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ నాగేశ్వర్‌రావు, కాళిదాసు, ఆర్ఐలు, ఆర్ఎస్సైలు పాల్గొన్నారు. కాగా 2018లో బెటాలియన్ కానిస్టేబుల్‌గా విధుల్లో చేరానని, 2021లో హెడ్‌కానిస్టేబుల్‌గా పదోన్నతి లభించిందని, నెన్నెల మండలం గంగారం గ్రామానికి చెందిన చంద్రమోహన్ తెలిపారు.

కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవం

పాతమంచిర్యాల: కుల వివక్షతను నిర్మూలించడానికే, కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి ఆవిర్భవించిందని కేవీపీస్ జిల్లా కార్యదర్శి దూర్కె మోహన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సంజీవయ్య కాలనీలో బుధవారం కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేవీపీఎస్ జెండా ఆవిష్కరించారు. సీఐటీయూ నాయకురాలు దాసరి రాజేశ్వరి, కేవీపీఎస్ నాయకులు పాల్గొన్నారు.

దళిత సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడిగా రాజేష్

బెల్లంపల్లి: బెల్లంపల్లి ఎస్సీ కమ్యూనిటీ హాల్లో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించి దళిత సంఘాల ఐక్యవేదిక నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. దళిత సంఘాల ఐక్యవేదిక బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడిగా కుంబాల రాజేష్ ఎన్నికయ్యారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

దండేపల్లి: గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం సీఎం రేవంత్‌రెడ్డి జీవో అమలు చేయడంపై తెలంగాణ గల్ఫ్ సంక్షేమ సమితి దండేపల్లి మండల శాఖ హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు సమితి ఆధ్వర్యంలో మండలంలోని తాళ్లపేటలో బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.